


"ఆదెమ్మపిన్ని కాశీ వెడుతుందట" అన్నాడు జానకి రామయ్య, పెరుగన్నంలో క్రొత్తావకాయముక్క కొరుక్కుంటూ భార్య రాఘవమ్మతో.

'ఎప్పుడట' అంటూ ప్రశ్నార్థకం మూపు పెట్టిన రాఘవమ్మ తలలో ఆ క్షణాన ఒక మబ్బులేని మెరుపు మెరిసింది. కళ్లజోడు లోని ఆ చిన్నికళ్ళల్లో పాల చెంబులు తొణికినట్టు చిర్నవ్వులు చిందాయి. ముఖం పూచిన చెంగలువ కోనేరులా కలకలలాడింది. భార్యాముఖంలో చంద్రోదయం చూచి ముగ్ధుడైన జానకిరామయ్య 'ఏమిటో విశేషం' అన్నాడు కుతూహలంతో. 'ఏముంది; ఎందుకైనా పెట్టి పుట్టాలి. తక్కువనోములు నోచి ఎక్కువ ఫలాలు రమ్మంటే ఎలా వస్తాయ్' - మనకిల్లే వైకుంఠం కడుపే కైలాసం!' అంది మనస్సును మాటల్లోకి - తర్జుమా చేసినట్లు.

## బొడ్డు బాపిరాజు

అందుకే అంటారు 'ఆడది అబద్ధమాడితే గోడ పెట్టినట్టుంటుం'దని. 'తీర్థయాత్రలు తీరనికోరికలై తన భార్యామణిలో కూడా తియ్యనికలలు కల్పిస్తున్నాయ్ కాబోలు' అనుకున్నాడు జానకిరామయ్య

రాఘవమ్మ ఆపూటనించే తనగాలి మేడకు పునాది ప్రారంభించింది. చేపకోసం గాలం విసిరింది: ఎక్కువమందిది 'ఎప్పటికయ్యేది ప్రస్తుతం' తత్వమే. రాఘవమ్మ స్వభావం అందుకు వ్యతిరేకం. ఆర్నెలలకొక్కవల సినదానికి ముందుకు ముందుగానే పంచవాస ప్రణాళిక తయారుచేస్తుంది - దూరాలోచన అనండి దురాలోచన అనండి.

పిల్లాపిచ్చుకా లేకపోవడంవల్ల ఎప్పుడూ కురులు చెదరకుండా కుచ్చెళ్ళు నలగకుండా కంటికి నదురుగా కడిగిన ముత్యంలా వుంటుంది. మనస్సులో ఎన్ని పద్మవ్యూహాలున్నా మాటలుమాత్రం అరటిపండువొలిచి



తేనెలో ముంచి పంచదారచల్లి అరచేతిలో పెట్టినట్టుంటాయ్. అవిమాచే 'అసాధ్యురాలు; తలలు మార్చేరకం' అంటారు కొందరు మాటకత్తెలు. యాచకో యాచకశ్శత్రుః. ఆవిడ స్నేహితురాళ్లు మాత్రం దీన్ని పట్టించుకోరు. కూర్చున్నంతసేపూ కులాసాగా కాలక్షేపం చేయడమే వాళ్ళ పరమావధి. అందుకు తగినట్టుగానే వుంటుంది రాఘవమ్మకూడా. నిజానికి కుటుంబ ఖర్చులో రాఘవమ్మకు చాలా పొదుపు. ఒక్క అరటికాయతో మధ్యాహ్నం కూరా రాత్రికి వేపుడూ చేస్తుంది. ఆ పెనిమిటి కూడా వున్నదీ లేదనకుండా పొడీ పచ్చడితోనే సర్దుకుపోయేవాడు. ఇంట్లో వుంటూవున్న చెల్లెలి కొడుకూ ఆ గంతకు తగిన బొంతే. ఎంత పొదుపరైనా రాఘవమ్మ నలుగురు స్నేహితులు కలుసుకున్నప్పుడు ఏ దిబ్బరొట్టో వుప్పుడుపిండో చేసిపెట్టకుండా మానేది కాదు. అందుకనే డబ్బూ దస్కాని కెట్లా వున్నా డాబూ దర్పంలో జయించుకొస్తూ వుంది రాఘవమ్మ.

రాఘవమ్మ ఎంత క్రొత్తవాళ్ళతోనైనా రెండు మాటల్లో నేస్తం కలిపేది. ఎవ్వరు కనిపించినా ఆపేక్షగా పలుకరించేది. కష్టం వచ్చినా సుఖం వచ్చినా కాడి భుజాన వేసుకొనే దాపులనుకున్న వాళ్ళ యిళ్లల్లో. 'ఇవన్నీ ప్రాపకం సంపాదించుకోవడానికి పడే పాట్లులే!' అంటుంది లోకం. పోనిద్దురూ; వెఱ్ఱిలోకం దీనికి శుద్ధీబుద్ధీ లేదు.

మాన్యాలకు ముంతర్లు తెల్పు తిరగడంతో పెద్దరికం తెచ్చుకుని ఎదుటివార్ని 'అమ్మాయ్!' అనో 'కోడలమ్మా!' అనో అంటూ వాళ్లచేత 'ఏమండీ పిన్నిగారూ' అనీ 'ఎందుకండీ అత్తయ్యగారూ' అనీ పిలిపించుకోవడం ఆవిడ కొక సరదా. తను చదువుకోకపోయినా తండ్రీతో బుట్టినవాళ్లు లాయర్లవడంనుంచి 'మాది ప్లీడరు కుటుంబం' అని చెప్పుకుంటుంది గొప్పకు. ఆ మాట కొస్తే ఎవరి పుట్టింటి గొప్ప లెవరు చెప్పకోరు? రాఘవమ్మది శ్రుతపాండిత్యమైనా మాటల మధ్య టంకప్పాదుల్లాంటి వేదాంతపు పోపులు పెడుతూ 'ఘటికురా' లనిపించు కుంటుంది తేలిగ్గా.

ఒకప్పుడు రాఘవమ్మకు రామకోటి సన్మానాలన్నా సప్తాహాలన్నా పురాణ కాలక్షేపాలన్నా నోములన్నా వ్రతము లన్నా దేవతలూ దెయ్యాలన్నా మాంచి శ్రద్ధాభక్తు లుండేవి. ఏ పూజలూ ఏ దేవుళ్లూ అనుగ్రహించి వేలెడంత నలుసు నిచ్చిన పాపాన పోలేదు. ఇప్పుడు దేవుళ్ళను నమ్మినా నమ్మకపోయినా నమ్మినట్టు నాటకమాడడంలో లోటుచెయ్యదు.

ఇంత టీకా టిప్పణం చేసినా రాఘవమ్మ మాత్రం అన్వయం కుదరని పద్యం మట్టుకవును.

* * *

రాఘవమ్మ వెళ్లేటప్పటికి ఆదెమ్మ పిన్నిగారింట్లో మహిళామండలివారి అత్యవసర మధ్యాహ్న సమావేశం జరుగుతూ వుంది. ఆదెమ్మ పిన్ని (అందరూ ఆడా మగా అల్లానే పిలుస్తారు. ఆ సంగతి చెప్పాలంటే అదొక ఉపాఖ్యానం) కాశీ ప్రయాణం చర్చిస్తున్నారు. కైలాసంలో సీటు దొరకడానికి కాశీలో చావాలని కాపురం వుంటున్న చుట్టాల సంగతి చెప్పారు కొందరు. 'కవుడీబాయిని చూడకుండా వస్తే కాశీయాత్ర ఫలితం కాస్తా తీసుకుంటుందట' అన్నారు కొందరు ప్రత్యయంవాళ్లు. 'మంచి మంచి జరీబుటా చీర్లు దొరుకుతాయి' అందొకావిడ.

# ఆదెమ్మపిన్ని గేదె

వాళ్ళమ్మాయి ఆడబిడ్డ భర్తది బట్టలకొట్టవడంవల్ల వచ్చిన విజ్ఞానంతో. ఏకగ్రీవంగా మాత్రం 'ఎంత పుణ్యాత్మురాలు కాకపోతే ఆదెమ్మపిన్ని కిటువంటి అదృష్టం పడుతుం'దన్నారు.

కథ కద్దు వచ్చినా ఆదెమ్మపిన్ని జీవిత చరిత్రలో హైలైట్సు తెలుసుకోవడం అనవసరం కాదనుకుంటా.

ఆదెమ్మపిన్ని ఓ శుభముహూర్తాన క్రొత్తకోడలుగా కాలు పెట్టిందీ పల్లెటూళ్లో. అటు పుట్టింటివారూ ఇటు అత్తింటివారూ ఐశ్వర్యవంతులైనా ఆవిడ కళ్లు వున్నచోటనే వున్నాయ్. భూదేవిలా శాంతమూర్తి. ఆ ముఖానికి చెదరని చిరునవ్వే అలంకారాలుగా అందర్నీ ఆకర్షించేవి. ముత్యాల్లాంటి బిడ్డల్ని ముగ్గుర్ని కన్నది. ఒక కూతురూ ఇద్దరు కొడుకులూను. కోరిన కట్నాలిచ్చి ఆడపిల్ల పెళ్ళి అట్టహాసంగా చేసి అమ్మాయి నత్తవారింటికి పంపించింది. మగపిల్లల్ని చదువులకు బస్తీకి పంపక తప్పలేదు. మొదట్లో పిల్లలక్కడా మనం ఇక్కడా ఎందుకనుకున్నా పట్నం ఇరుకుకొట్లూ మురికిగాలీ పంపునీరూ కంపు సెయ్యాల్సి పుట్టుకతో రైతుబిడ్డైన ఆదెమ్మపిన్ని పెనిమిటికి గాని ఆవిడకు గాని సరిపడలేదు. 'పొలంపుట్రా వాళ్లకూ వాళ్లకూ అప్పగించి ఈఅవస్థలెందు'కని పిల్లల్నక్కడ చుట్టాలింట్లో దిగబెట్టి భార్యాభర్తలింటికి తిరిగి వచ్చేశారు.

ఒకొక్కళ్లకన్నీ అనుకున్నవి అనుకున్నట్టు జరుగుతాయి. అది వాళ్ల నక్షత్ర బలం. కొడుకులిద్దర్లో ఒకతను అడ్వొకేటై హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించాడు. రెండో అతను డాక్టరు పట్టా పుచ్చుకుని డిస్పెన్సరీ తెరిచాడు. ఇద్దరికిద్దరూ పేరూ డబ్బూ రెండు చేతుల్తో సంపాదిస్తున్నారు.

తండ్రి పోకముందే ఇద్దరికీ పెద్ద సంబంధాలు వచ్చాయి; పెళ్లిళ్లయాయి. భర్త పోయిన క్రొత్తలో 'నువ్వొక్కదానవీకూరుమూల దేనికి, అందరం కలిసి అక్కడే వుందాం రారాదుటమ్మా!' అని కోడళ్లూ కొడుకులూ బ్రతిమాలారు కాని చిన్నప్పట్నించీ ఆ నీరూ గాలి కలవాటుపడ్డ ఆవిడ ప్రాణం ఆ వూరు విడిచి వెళ్లడాని కంగీకరించలేదు. దివాణంలాంటి లోగిలీ, పచ్చలు పండే పాదుల్లో పలుకరించే పెరడూ, పెయ్యమునుగా కమ్మని పాడీ పంటా, చిన్నప్పటి నేస్తాలూ అన్నిటికన్నా ఆఊరిదేవుడు చెన్నమల్లేశ్వరస్వామీ ఆదెమ్మపిన్నిని కదల్నియ్యలేదు.

మొదట్నించీ చెయ్యి ముడుపు లేకపోవడంవల్ల చేబదుళ్లకూ చేటబదుళ్లకూ ఇన్ని పాలకూ అన్ని మజ్జిగనీళ్ళకూ కూరకనీ నారకనీ ఎవరెప్పుడు వచ్చినా 'లే'దనేది కాదు. అందుకని ఆదెమ్మ పిన్నంటే అందరికీ అభిమానమే.

'ఏం పిన్నీ! కాశీకెడుతున్నావట - పుణ్యాత్మురాలవు. ఇందాకాయన చెప్పారు. అయితే ఎప్పుడు?' అన్నది రాఘవమ్మ గుమ్మంలో అడుగుపెడుతూనే. 'రా' రాఘవమ్మా! అప్పుడే ఎక్కడ? ఇంకా నెల పైమాట. మా చిన్నబ్బాయీ కోడలూ వెడుతున్నారు. నన్నూ రమ్మంటున్నారు. వెళ్ళాలి, అనుకోవాలి - నువ్వెక్కడ్నించీ? ఏదో బుట్టపట్టుకొస్తున్నావ్.' అంది ఆదెమ్మపిన్ని.

'ఇదా? ఏంలేదు, పెసరపొట్టంటే మీగేదకు కుడితిలో పోసి పోదామని తెచ్చా' అన్నది రాఘవమ్మ. 'నీకు మొదట్నించీ గొడ్డన్నా బిడ్డన్నా తగని అపేక్ష లేవే అమ్మా' అంటూ ఒక సర్టిఫికెట్టిస్తూ 'గేదంటే గుర్తొచ్చింది చూడు రాఘవమ్మా, నేను తిరిగి రావడానికి మూడ్నెలలో పడుతుంది. ఈపాడిగేదె నేం చెయ్యాలా అంటాకా అన్నది మనసైన్యపోయింది. పెద్దబ్బాయికి తోలిపెడదామంటే వాళ్ళ యాతనపడలేదు.-' అర్ధోక్తిలోనే అందుకుంది రాఘవమ్మ. ఆడబోయిన తీర్థం ఎదురైంది. పిదుకబోయిన తీగకాళ్లకు చుట్టుకుంది. 'అదేమిటి పిన్నీ, ఇటువంటివన్నీ పెట్టుకూర్చుంటే ఎప్పుడూ ఏదో ఒకటి వుండనే వుంటుంది. 'ఋణానుబంధ రూపేణా పశుపత్ని సుతా ఆయా' అంటారు వేదాంతులు. నువ్వు గేద సంగతి మాకొదిలెయ్. పొరుగున్నందుకామాత్రం సాయం చెయ్యలేమా' అన్నది.

ప్రక్కింటి భాగ్యంకూడా యాదాలాపంగా 'అవునండీ పిన్నిగారూ,' అని రాఘవమ్మ ప్రపోజల్ని సెకండ్ చేసింది. 'భరవాలేదు పిన్నీ ఎవరమూ వొకళ్ళం చూస్తాం, గేదకోసం కాశీ మానుకుంటావటే' అన్నారు కొంచెం వెనకాముందైనా చివరకందరూ. 'అవునులే, అంతవరకొస్తే ఏమీకో మీకో అప్పగించకల్లానూ తప్పదు' అన్నదాదెమ్మపిన్ని. ఆ తరువాత ప్రసంగం గేదమీదనుంచీ మలుపు తిరిగింది.

* * *

రాఘవమ్మకు ఆదెమ్మగారి గేదమీద అభిమానం శుక్లపక్ష చంద్రకళలాగా, మూరువాడీ వడ్డీలా దినదిన ప్రవర్ధమానమవుతూవుంది..చిట్టూ పొట్టూ కుడుగూ కరడూ ప్రతిరోజూ ఏదో ఇంత తెచ్చి పెడుతూ గేదను మచ్చిక చేసుకుంటూ వుంది. ఆదెమ్మపిన్నికూడా మౌనముద్రలో అర్థాంగీకారాన్ని ప్రదర్శించేది. ఆ అసరాతో రాఘవమ్మ అడిగినవాళ్లతో అడగనివాళ్లతో ఆదెమ్మపిన్ని గేద భారం తన భుజస్కంధాల మీదికి తీసుకుని ఆమెగార్ని యాత్రలకు వెళ్లడానికి వొప్పించడం ఎంత గగనమైపోయిందో శబ్దాలంకారాలూ అర్థాలంకారాలు తగిలించి అదో ఉపకారమన్నట్టు చెప్పుకుపోయేది.

ఆ ఉప్పాకారం (ఉపకారం) ఊలుదారం (ఉదారం) ఎవరెరుగుదురు! పిల్లి కళ్లు మూసుకుంటే లోకం కళ్లు మూతలు పడతాయా?

కోనేటి మెట్లమీదా కోవెల మంటపం మీదా నాలుగు చీరచెంగులు రెపరెపలాడిన చోటునల్లా ఆదెమ్మపిన్ని యాత్రసంగతి కన్నా గేద సంగతి పతాకశీర్షికలోని ప్రధానవార్తయిపోతూవుంది. వనాతనత్వంలో



నుంచి భావుకత్వం, అందులోనించి అతి వాస్తవికత్వం, ఆఖరి కభ్యుదయత్వంలోకి మారిన కావ్యవస్తువులాగా గేదే దాని కథా కమామీషు ఊరుకున్న వాళ్లనుకూడా ఊరిస్తూ వుంది. పైకనకపోయినా పాడివున్న వాళ్లూ లేనివాళ్లూ 'మనకొస్తే బాగుండు' నని గేద కోసం గ్రుక్కిళ్లు మ్రింగినవాళ్లే. అలా వాదులుకొందరు లేనిచనువుతీసుకుని ఆదెమ్మ పిన్ని వద్దకువెళ్ళి అడిగారు కూడాను 'గేదను మేపుకుంటా'మని, ఆవిడ గార్ని ఉద్ధరించేందుకన్నట్టు. ఆమెమాత్రం నిశ్చలంగా 'దాని ఇబ్బందేముందితే. ఇరుగూ పొరుగు నున్నవారి కెవరికప్పగిస్తే కాదంటారు ఈ స్వల్పానికి మీకూడా శ్రమెందుకులెద్దురు' అనేది తాపీగా.

ఇది ఆనోటా ఆనోటా నడిచి వచ్చింది రాఘవమ్మ చెవిదాకా. దానికి పట్టించుకోవటు 'ఎవరిదగ్గరయితేనేమిలే - 'పోనీ! పోనీ! నీ భోగమెన్నాళ్లంటే మాఅత్తమూల పల్లి వెళ్ళివచ్చేదాకా' అన్నట్టు - ఏముంది మూన్నాళ్లముచ్చటా'కంటూ ఒక వేదాంతపుచిట్కా వేసేది. ప్రయత్నంలో మునుపటికన్నా ముందడుగువేస్తూ కోట నాలుగు వేపులా ముట్టడి సాగించాలనుకుంది ఎసైడ్‌గా.

రాఘవమ్మకు రోజులు గడిచినకొద్దీ కల లెక్కువవుతున్నాయి. దొడ్డిలో ఒకమూల ఖాళీ చేయించింది. వుడకో పిడకో తడిసి పోతున్నాయంటూ భర్తతో పోరి పాక వేయించింది. ఊళ్లోకి ఇత్తడి వర్తకుడు వస్తే మూడుసేర్లపట్టే కంచెంబు కొంది. పాడి గుంజకు పాలకర్ర పురమాయించింది. కవ్వంకొని అట్టిపెట్టింది. పెళ్ళికూతురు తరువాయిగా పెళ్ళిసన్నాహాలన్నీ సిద్ధంచేసింది. అప్పటి కావిడ మనస్సు కొంచెం కుదుటపడింది. ఇన్నీ చేస్తూ ఈ వన్మాత్రంకూడా పైకి పొక్కనియ్యలేదు. భర్తకు తెలియనియ్యలేదంటే ఆవిడ వాకచక్యం మెచ్చుకోవాలా వద్దా?

ఆవిడ అంచనా ప్రకారం - మనలో మనమాట ఆవిడొక ప్లాను వేసుకుందంటే అందుకు వ్యతిరేకాలకు విలువలు కట్టకుండా అనుకూలాలకు ఆశలు జోడిస్తూ అడుగు ముందుకు వేస్తుంది - 'కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన' అన్న గీతా వాక్యాని కుదాహరణంగా. కాని గురికి బాణం తగిల్తే సరేసరి, తప్పితే గుండె విలవిలలాడిపోతుంది. అప్పుడే వేదాంతమైనా ప్రాణాంతికమేను.

రాఘవమ్మ పథకం ప్రకారం ఆదెమ్మ పిన్ని పొలంలోనుంచి పచ్చగడ్డి రానే వస్తుంది. చిట్టూ పొట్టుకంత వెతుక్కో నక్కరలేదు, తమ యిస్తోకు పాడికి అన్నీ పాలనవసరం. ఇంటి వాడుకకుపోగా మిగిల్నవి వాడుకలు పెట్టుకోవచ్చు - ఇది చిదంబర రహస్యం - ఇక పోతే ఎటులేదన్నా ఈ మూడ్నాలుగు నెలల అమ్మకంతో చేతి కొక గాజులజత చేయించుకోవచ్చు. గాజులకేం కావలస్తే గేదనే కొనుక్కోవచ్చు. ఇల్లా రాఘవమ్మ ఆశయాల జలాశయాలు నురగలై పరుగులై ఉప్పొంగి కట్టలు తెంచుకుని ప్రవహిస్తున్నాయి.

ఆదెమ్మ పిన్ని ప్రయాణం వారాల్లోదల్లా రోజుల్లోకి దిగింది. రాఘవమ్మ ఇంచుమించు రోజల్లా ఆదెమ్మ పిన్నితోనే గడిపినట్టు గడిపేది. యాత్రకొక్కవలసిన అప్పడాలు చెయ్యడం వడియాలు పెట్టడం పొడాలుకొట్టి పోటువేయడం వెన్నపూస కాయడం చాకలివాడు తెచ్చిన బట్టలు సర్ది పెట్టడం అన్నిపనూ రాఘవమ్మే చూచి పెట్టేది. ఆదెమ్మ పిన్నికూడా చీటికిమాటికి 'అమ్మాయ్' అంటూ ఏదో అడుగుతూనే వుండేది. రాఘవమ్మ యాత్రకు వెడుతూ వున్నట్టుండేది కాని ఆదెమ్మపిన్ని యాత్రలాగా లేదు. చూడ్డానికి వచ్చినవాళ్లతో 'మా రాఘవమ్మదే ఈ ప్రోద్బలమంతా' అంటూ వుండేది. అందరికీ తెలుసు రాఘవమ్మ అభిలాష గేదమీదో ఆదెమ్మ పిన్ని మీదో. తెలిసినా ఎవరికొక్కవాలి, ఎవరంటారు? ఇంత హడావిడి చేస్తున్న రాఘవమ్మ సంకల్పం బెడిసికొడితే చూడాలని చాలమందికుంది. అది ఎవరికి వారికే స్వగతం. జనాంతికంగా మాత్రం రకరకాల చెప్పుకుని నవ్వుకునేవారు. ఇటువంటి రంభా మేనక నృత్యాలు రాఘవమ్మ తపస్సు చెదరగొట్టలేకపోయ్యేవి.

ఇంతలో ఒకరోజు తన్ను చూచి వెడదామని వచ్చిన తోడికోడల్తో ఆదెమ్మపిన్ని తన గేదమాట తెచ్చి ఇరుగు పొరుగులున్న భాగ్యం రాఘవమ్మల్లో ఎవరికి తోలిపెడితే శ్రద్ధగా చూస్తారని సలహా అడిగినట్టడిగింది. ఆవిడ నిష్కర్షగా 'అబ్బే! రాఘవమ్మ వట్టి మాట దబరామనిషి. అయినాలింగూ లిటుకూ మని మొగుడూ పెళ్లానికింత పాడెందుకు? కుప్పెడు గడ్డిపరకలు కోయించి వెయ్యడానికి చేరెడు పొలం లేదు. భాగ్యం నిరుకూ నిదానం గలది. నలుగురు పిల్లా జెల్లా గల కుటుంబం. దానికి తోలిపెడితే జాగ్రత్తగా చూసుకొంటుం'దని అనవలసినమాట కాస్తా అనీ 'ఏమమ్మోయ్ నేనిల్లా అన్నానని అనేవ్, ఆ రాఘవమ్మ అసలే నోటి దుడుకుది. పెడితే పెళ్లి. పెట్టకపోతే శ్రాద్ధం' అంటూ హెచ్చరిక చెప్పుకుని వెళ్ళిపోయింది.

తమాషా ఏమిటంటే ఇంతా హెచ్చరించి వెళ్లిన ఆ తోడికోడలు గాంధారి చెప్పి చెప్పనట్టు ఎవరికి వారికే ఒట్టు పెట్టించుకుని ఉప్పందించింది—'ఆదెమ్మ పిన్ని గేదను భాగ్యానికి తోలిపెడుతుం'దని.

రాఘవమ్మకూడా అంచెలమీద అంది



# ★ ఆదెమ్మ పిన్ని గేదె ★

టీవార్త. బలరాముడు మహోగ్రసవ చక్రవర్తికి ఛాయంచేసిన సుభద్రమ కాస్తా చడీ చప్పుడు కాకుండా అర్గమ దించుకుని పోయినట్లు తన స్వప్నసుందరిని తన భాగ్యలక్ష్మిని తన కామధేనువును తన గేదెను వి భాగ్యమా అమాంతం తన్నుకుపోతుందేమో అన్న తీక్షభయం గుండె గడియారం పెండ్యులంలా స్నానచేసినా అక్కడుంటే మాయలమారి కృష్ణుడుండి అంతపని చేయించాడు కాని, ఇక్కడ దేవుడున్నా రను కుంది అయినా ఇటువంటి అనధికార ప్రకటనల కంత ప్రాముఖ్యం ఇవ్వడం ఆరోగ్యం కాదనుకుంది రాఘవమ్మ. కుమ్మడం తథాస్తనుకోవడం తన వంతే.

ఈ కబురు వినగానే రాఘవమ్మ ఆదెమ్మ పిన్నిని కలుసుకుంది. ఆవిడ ముఖంలో విషాదరేఖ లేదు. 'ఫేస్ యీజ్ ది ఇండెక్స్ ఫ్ మైండ్' అన్న ఇంగ్లీషు సామెత రాఘవమ్మ కేలా తెలుసు కుంటారా! మరిచిపోయారు; ఆవిడది ప్లీడరు కుటుంబమని. రాఘవమ్మ అంతతో విడిచి పెట్టలేదు. ఆదెమ్మ పిన్ని మనస్సు ప్రోగించి చూడాలని 'పిన్నీ! ఇన్నాళ్లూ నీ కల వాటుపడ్డ గేద క్రొత్తవాళ్లని మమ్మల్ని పాలు తియ్యనిస్తుందా?' అని అంటే 'ఎక్కడో పోట్లగొడ్డయితే తప్ప అటువంటి దేమీ వుండదు. నువ్వు చూస్తున్నావుగా, కొమ్ము విసరడమే చేతకాదు. దాన్ని మచ్చిక చేసుకోవడమెంత మాడు పుడియట చాలు' అంది ఆదెమ్మ పిన్ని. రాఘవమ్మ మనస్సులో తటిన మబ్బులు విడిపోతావుంటే మరొక మెట్టు పైకెక్కి 'మాతోటే చెప్పి వచ్చుగదా పోతూ పోతూ తెచ్చివెయ్యమని నువ్వు చెప్పాలి పిన్నీ' అన్నది. 'అదికూడా నువ్వు చెప్పాలే అమ్మాయ్! ఎక్కడున్నా నామనస్సు దీని మీదే వుంటుం'దన్నది. అంతటితో ఆదెమ్మ పిన్నిలో ఏ మూలా ప్రకోపాలు వినిపించే తరం పొరబడలేదని తృప్తిపడి నిట్టూర్చు

తీసుకుంది మన కథానాయకురాలు. కాదు కాదు మన కథలో నాయకురాలు గేదయితేనే సరిపోతుంది. మరి రాఘవమ్మ? అయితే హీరో (గుణిభూనచలింగం నదవయః) కాకపోతే విలన్. ఏది ఏమైనా చివరగాని తేలదు అందాకా రాఘవమ్మ రాఘవమ్మే.

తీర్థయాత్రలకు వెడుతున్నానని, ఈ మాడుగోజులా వచ్చి వుండమని తల్లి వుత్తరం వ్రాస్తే వచ్చింది జయలక్ష్మి, ఆదెమ్మ పిన్ని కూతురు. జయానికి మెట్టినింట్లో రాఘవమ్మగారి అనవసరాధికార ప్రదర్శన తరాయణ ప్రకటానుబంధంగ అకారణ నిరంతర ప్రవర్ధమాన ప్రణయ బంధం—'ఇదేం సమాసాలంకారోయ్! ఇది మాతృభాగం కాదు. పత్రికలో కథ' అను కుంటున్నారు కదూ పాఠకులు. అందుకనే అంటున్నా, మీకే కాదు జయానికి కూడా అర్థం కాలేదని. గేద విషయం విన్నాక 'ఓసినీ!' అనుకుంది.

జయలక్ష్మికి నచ్చిన నేస్తం భాగ్యలక్ష్మి. జయం భాగ్యం ఒక్కూరి వాళ్ళు ఒక్కడు వాళ్ళను. చిన్నప్పట్నుంచీ ఆటపాటల్లో ఒక్కజట్టుగా వుండేవాళ్ళు. జయం వస్తూనే భాగ్యానికి కబురు చేసింది. స్నేహితురాళ్లిద్దరూ చాలాకాలానికి కలుసుకున్నారు. చిన్ననాటి ముచ్చట్లూ అత్తవారింటి అచ్చట్లూ ఒకరు విడిచి ఒకరు ఎంతసేపు చెప్పుకున్నారో వాళ్ళకే తెలియదు; ఆదెమ్మపిన్ని వచ్చి అన్నానికి రమ్మన్నాకా. జయం బలవంతాన భాగ్యాని కెంత తప్పించుకుందామనుకున్నా అప్పాట కక్కడ చెయ్యి కడగక తప్పలేదు. తిరుగు రావడం తప్పలేదు.

భాగ్యం ఆ రంగంలో ప్రవేశించడం రాఘవమ్మకు కళ్ళల్లో కలకం పెట్టుకున్నట్టున్నా పైకేమంటుంది. నిన్నటిదాకా భాగ్యం చాలా వినయంతురాలని తనే పొగిడింది. అంతేకాదు భాగ్యం పుట్టుకనుంచి చూచి పెళ్లాడితే తనకొడుక్కే చేర్పింపని అందరిదగ్గరా గొప్పగా 'మా కంతులమ్మ గా'రంటూ చెప్పింది. ఇక్కడ వినయాలన్నీ పోయింది. ఇద్దర్ని కాదనుకుంటే అవన్నీ ఎలాపోతాయి కనుక 'వద్దింటే వాడు మనవాడికే కడుపుంటిలో కూర్పుంటే మాత్రం ఏంపోయిందిలే' అని పూరుకుందు ఉత్తమలక్షణంగా.

జయంవచ్చినదగ్గర్నుండి తల్లీకూతుళ్లిద్దరూ రాత్రి చాలాసేపు మాట్లాడుకున్నారు.

కళ్లుమూసుకుని తెరిచేలోగా ఆదెమ్మ పిన్ని ప్రయాణం గంటల్లోకి వచ్చింది. ఆ మధ్యాహ్నమే చిన్నకొడుకుదగ్గర్నించి ఆవిడ్ని తీసుకువెళ్లడానికి మనిషి వచ్చాడు. అతను వచ్చిందగ్గర్నించీ ఆదెమ్మపిన్ని మాటాడ్డం తక్కువైపోయింది. రాఘవమ్మ పెట్టేబేడా సర్ది పెట్టింది. సాయంత్రం వచ్చేల్లూ అన్నీ సీసాల్లో సర్ది పెట్టింది. టిఫిన్ గిన్నెనిండా పేరినవెయ్యి పోసింది. అన్నీ అనుకున్నట్టు జరిగిపోయాయి. 'గేదను తోలుకువెడతా పిన్నీ' అని నాలుక చివరిదాకా వచ్చిన మాటను 'ఈ కాస్తలో ఎందుకు తొందరపడాలి రేపుదయమే తోలుకెళ్లవచ్చు' అనుకొని మ్రింగివేసింది. రాత్రి పదింటివరకూ సామానులు సరుకు కోవడంతో వచ్చి వెళ్లేవాళ్ల అంతకాలతో ఆదెమ్మ పిన్ని ఇల్లు తిరునాళ్లయింది. కొంచెం అలజడితగ్గాక రాఘవమ్మ 'వస్తా పిన్నీ నువ్వు వెళ్లేముందు లేచివస్తాలే' అంది. 'ఎందుకేతల్లీ, ఇన్నాళ్లూ కష్టపడి నన్ను కాశీ పంపుతున్నావ్. ఇందులో సగం ఫలితం నీదే. నా రాఘవమ్మ కడుపు పండాలని కాశీ అన్నపూర్ణతో చెప్పుకొంటానే' అన్నది నవ్వుతూ. రాఘవమ్మ ఆ మాటకు ముసిముసి నవ్వులతో సిగ్గుల పెళ్లికూతురయింది.

ఊరంతా సోయిగా ఆదమరచి నిద్రపోతున్న ఆ అర్థరాత్రి నిశ్శబ్ద తరంగాన్ని ఒత్తిగిస్తూ జయంతో ఆదెమ్మపిన్ని తీర్థయాత్రలకని కొడుకు దగ్గరకు వెళ్లాలని ఎక్కిన రెండెడ్లబండి నిదానంగా సాగిపోయింది.

* * *

రాఘవమ్మ కలల బరువుతో మూతలు పడుతున్న కళ్లు తెరచి ఒళ్లు విరుచుకొని లేచేటప్పటికి కరకరా ప్రొద్దు బారెడు పైకి ప్రాకింది. లేస్తూనే 'ముందు గేద సంగతి చూడా'లనుకుంది. — పెంటపెండటు పెనిమిటి 'ఆదెమ్మ పిన్ని కాశీ వెడుతుందట' అన్నప్పుడే తన తలలో గేద మెరుపులా మెరిసింది. ఎన్ని అవాంతరాలు వచ్చినా తన పాచిక పారింది. తన పాపు పండింది. తియ్యని ఊహలతో తొలకరి జల్లులు ముత్తె తీగలా రాఘవమ్మ శరీరం పులకించింది. మనస్సు మయూరంలా నృత్యం చేస్తూ వుంది.

ఆవిడ మనస్సులో ఒక మూల ధ్రువంగా ఇష్టంలో సామలా ఒకేఒక్క ఆశకూడా వుంది.

ఆదెమ్మ పిన్ని వసలే పెద్దకాలం ఊళ్లు కాని వూళ్లు తిరగడంలో ఎక్కడ నిల్లు వడక ఏ ఛాయలాచేసి ఆ గుక్కుడు— పోనిద్దురూ రాఘవమ్మ ఏమన్నా అనుకోనియ్యండి, అటువంటివి మనం ఎందుకనుకోవాలి. అమంగళం శమించుగాక!

ఈ రకం ఊహలున్నాయంటే మీరు నమ్మరు. అవు నెలా నమ్మతారు! ఆ మాట పాంకం ఆ మనిషి పొందికో ఆ కలివిడితనం


## తెలుగు ఆంగ్లభాషా బోధిని




తెలుగు చదువతెలిసినవారెల్లరు ఈ పుస్తకంతో ఇతరుల సహాయం లేకనే ఇంగ్లీషుభాష సులభంగా చదువను, వ్రాయను, మాట్లాడను, ఉత్తరప్రత్యుత్తరాలు జరపడం నేర్చుకోవచ్చును. ఒక పెద్ద క్యాలికో బైండు పుస్తకం రు 5/- వి. పి. పి రు 1-2-0.

**కొక్కోకము:** ఇది అసలైన కొక్కోక గ్రంథము. ఫోటోలతో మున్నది— రు 1/- వి. పి. రు. 0 12-0.

Vani Book Depot. P. B. No. 239, Madras-1.

ఆ శుభాశీశాలూ ఆ వేదాంతం ఆ దేవతా భక్తి అన్నీ చూసే—

రాఘవమ్మ గేదెను తోలుకురావడానికి సుబ్బలక్ష్మింగుణ్ణి తేవడానికి చేసిన సన్నాహమంతీ సన్నాహం చేస్తూ బయల్దేరి గుమ్మంలో కాలు బయట పెడుతూవుంటే పూచిన తంగేడులా భాగ్యం 'రాఘవమ్మ వొదినే, ఒక మరకం పెసరపొట్టుంటే యిద్దూ రేపు తెప్పించి యిస్తా'నంటూ బయట కాలు గుమ్మంలో పెట్టింది.

'సమయానికి సరిగ్గా వస్తుయిదు నాకు రొచ్చావు. రా! పొద్దెందుకు ప్రొద్దుటే!' అంది రాఘవమ్మ.

'నిజంగా నీకు తెలియదా వొదినే! ఆదెమ్మపిన్ని గేదెను చూస్తూవుండమని మొన్ననే చెప్పింది. ఇవ్వేళ ప్రొద్దుటే వాళ్ళుపోలేరు తోలుకువచ్చి మా దొడ్లో కట్టిపోయా'రంది భాగ్యం అతి అమాయకంగా.

రాఘవమ్మ తలమీద మబ్బులేని పిడుగు పడింది. కళ్ళు బయర్లుకమ్మాయి. కాలికింద భూకంపం వచ్చింది. - కులపర్వతాలు కుదుళ్లు తప్పాయనీ, సముద్రాలు ఘోషించాయనీ, సూర్యచంద్రులు గతులు తప్పారనీ, నక్షత్రాలు రాలిపోయాయనీ ఇంకా ఇంకా అబద్ధాలాడే కవి మర్యాదల్ని కాపాడా లనుకోవడం లేదుగనుక, అవి జేమైపోయినా ఆస్థితినిగురించి ఒక్కక్షరం వ్రాయదల్చుకోలేదు.

మూడు ముక్కలు చెప్పండే కథ ముగింపు అందగించదంటే చెబుతా—అకల్లి అద్దాన్నం ముద్దాన్నం అయిపోయాయ్. మూకొలలుగా ఆదెమ్మ పిన్నికి (పిన్ని పిండా కూడూ ను—ఇది రాఘవమ్మ హృదయం) చేసిన అరవ చాకిరీ అంతా యాష్ట్రేటలో ఒలికిన ఓవల్టీన్; తన ప్లానూ ప్రణాళికా పడికట్టుగా; చివరకు రాఘవమ్మ కోయిలను పెంచిన కాకి అయింది. అవమానంతో పాటు మిగిలిందల్లా కలుగురిలో సత్యకాటు.

ఇంత ఆక్రోశంలోను అటు ఆదెమ్మ పిన్నికి ఇటు వంతులమ్మ భాగ్యానికి ఎల్ల దబ్బకొట్టాలా అంటూ ఒక పంచవర్ష ప్రణాళికకు ప్రారంభోత్సవం చేసుకుంది మన స్సులో.

'భిక్షాం దేహీ' అంటూ వచ్చిన తత్వాల కోతయ్య తంబురా మీటుతూ పాడుతున్నాడు.

నాది నాదని నిక్కే
లో దిగని మనసా!
ప్రాప్తమే లేకున్న
ఫలితమ్మ సున్నా.
ఓ వెఱ్ఱిమనసా!
మనకర్మ కొరులకై
కినుకేల మనసా!
పెట్టి పుట్టిన దొరలు
కట్టేరు సిరులు.




# అనాసిన్'

## నాలుగు మందులను కలిగియున్నది.

'అనాసిన్' నాలుగు మందులయొక్క వైజ్ఞానిక మిశ్రమము అది నరముల ముఖ్య స్థానములందు తీవ్రమైన మిశ్రమచర్యను జరిపి, నొప్పి, తలనొప్పి, జలుబులు, జ్వరం, పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రవిముక్తిని కలిగించును.

1. క్వినైన్: అధిక శక్తి నిచ్చు మరియు జ్వరనివారణ మొనర్చు గుణాలకు ప్రఖ్యాతి గాంచినది, జ్వరాన్ని తగ్గించడంలో మిక్కిలి శక్తిగలది.
2. కఫీన్: బలహీనానికి మరియు చిక్కిపోయినందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.
3. ఫినాసిటిన్: తీవ్రమైన బాధా నివారణ జ్వర నివారణియని ఖ్యాతిచెందినది
4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్: తలనొప్పి, మరియు అలాటి బాధలను పోగొట్టుటకు మిగుల ఉపయుక్తమైనది.

ఈ నాలుగు మందులు సరిగ్గా వైద్యునియొక్క ఔషధయోగము వలె పనిచేయును 'అనాసిన్' గుండెకు హాని కలిగించదు, లేక కడుపును అవకతవక చేయదు నొప్పి, తలనొప్పి జలుబులు, పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా మరక్షితమైన మరియు రూఢియైన విముక్తికొరకు ఎల్లప్పుడూ 'అనాసిన్'నే వాడండి.




లక్షలాది మందికి బాధావిముక్తిని కలిగించును

A.43